పదిహేనేళ్ళ తర్వాత మా అమ్మమ్మ తాతని చూడాలని ఊరికి బయలుదేరాను. చిన్నప్పుడు కనీసం ఏడాదికొక్కసారైనా సెలవుల్లో అమ్మతో ఊరికి వెళ్లేవాణ్ణి. ఊరి నిండా వేపచెట్లు ఉండేవి. ఊరి బయట పచ్చని పొలాలు! పచ్చని గడ్డితో నిండిన బోలెడన్ని జాగాలు. పచ్చని ముఖమల్ పరచినట్లున్న గడ్డిలో ఎర్రని ఆరుద్ర పురుగులు. మొక్కల మీద చాలా వన్నెలతో మెరిసే రెక్కలున్న రింగన పురుగులు. ఆ పురుగులను పట్టుకొని అగ్గిపెట్టెల్లో, చిన్నచిన్న డబ్బాల్లో పచ్చని మెత్తని గడ్డిని పరచి పెట్టేవాళ్లం. మాటిమాటికి ఆ డబ్బాలు తెరచి పురుగులు గడ్డి తిన్నాయా లేదా పెరిగాయా లేదా అని చూసే వాళ్ళం. మా అమ్మమ్మ ఏమో కోప్పడేది. 'పురుగులను గట్ల డబ్బాలల్ల పెడితే పాపం తగుల్తదిరా. గా రామదాసుకు గందుకే గదా గిట్లనే పాపం చేసి బందిఖానాలో పడ్డడు' అనేది. అయినా ఊరుకునేవాళ్ళం కాదు.

రోజంతా ఏదో ఆడుకుంటుండేవాళ్ళం. అలసట అనేది ఉండేది కాదు. ఎంత ఎండలున్నా వేడి అనిపించేది కాదు. సూర్యుడస్తమించగానే ఎక్కడినుంచో చల్లని పిల్లగాలులు విసిరేయి. చీకూ చింతలు లేని ఆ రోజులు చాలా బాగుండేయి.



# ఊరు బాగుపడేదెప్పుడు?

ముదిగంటి సుజాతారెడ్డి

రోజంతా ఏదో ఆడుకుంటుండేవాళ్ళం. అలసట అనేది ఉండేది కాదు. ఎంత ఎండలున్నా వేడి అనిపించేది కాదు. సూర్యుడస్తమించగానే ఎక్కడినుంచో చల్లని పిల్లగాలులు విసిరేయి. చీకూ చింతలు లేని ఆ రోజులు చాలా బాగుండేయి.

అమ్మమ్మ ఏది వండినా కమ్మగా ఉండేది. ఆ రుచి ఆ మాధుర్యం మళ్లీ నాకెక్కడా దొరకలేదు. అదే భార్య పద్మతో అన్నానోసారి.

'మా అమ్మమ్మ కాకరకాయ వండినా బాగుందని తినేవాణ్ణి' అని.

'అయితే ఇప్పుడేమైంది. ఏదీ నచ్చదు మీకు —'అంది పద్మ చిరుకోపంతో

'కోపం వద్దు పద్మా. నీ వంటలో లోపముందని కాదు. అప్పుడు ఆ రుచే వేరేగా ఉండేది. మా అమ్మమ్మ మొక్కజొన్నలు ఎండిన చిక్కుడు కాయగింజలు, అనుములు సన్నని కట్టెలమంట మీద కుండలో ఉడుకబెట్టి గుగ్గిళ్ళు చేస్తే. అబ్బా. ఎంత బాగుండేదో వాటి రుచి. ఆ కట్టెలు కుండలు ఇప్పుడు లేవు కదా. నీ వంటలో ఆ రుచి ఎట్లా వస్తుంది. ఆ అది నీ తప్పుకాదని అంటున్నా, అని పద్మ నూరడించాను.

అమ్మమ్మ వండిన మొక్కజొన్న గుగ్గిళ్ళు తలచుకుంటే ఇప్పుడైనా నోట్లో నీళ్లూరుతాయి.

ఊరికి వెళ్తున్నాను గదా. అమ్మమ్మతో మొక్కజొన్న గుగ్గిళ్ళు వండించుకొని తినాలి తప్పక.

ఎండాకాలం రాత్రిళ్ళు బయట వాకిట్లో మంచాలు వేసుకొని పడుకునే వాళ్ళం. మామయ్య పిల్లలూ మా అక్క నేనూ మా అమ్మమ్మ చుట్టూ చేరేవాళ్ళం. ఆమె కథలు చెప్తుంటే ఊహాలోకాలకు వెళ్లిపోయి నిద్రలోకి జారుకునేవాళ్ళం. తెల్లారి లేచేసరికి మా దుప్పట్లు గాని మొత్తలు గాని మామంచాల్లో ఉండేయి కావు. అవి మా మామయ్య అత్త అమ్మ అమ్మమ్మ తాతయ్య మంచాల్లోకి వెళ్లిపోయి కనిపించేయి.

మంచంలో వెల్లకిలా పడుకొని పైన నీలాకాశంలో కుప్పకుప్పలుగా వెలిగే చుక్కలను

చూస్తూ లెక్క పెడ్తూపెడ్తూ నిద్రలోకి జారుకున్న రోజులూ ఉన్నాయి.

అఖరుసారిగా ఆ ఊరికి పదోక్లాసు పరీక్షలు రాసాక వెళ్లాను. అంతే. మళ్లీ ఇప్పుడు వెళ్తున్నాను.

కాలేజీ చదువులు పరీక్షలు ఇంకా ఎన్నో కారణాల వల్లనో ఊరికి వెళ్లడం జరగలేదు. ఎంఎస్‌సి పాసై పిహెచ్‌డి కూడా పూర్తి చేసి లెక్చరర్‌గా ఉద్యోగంలో చేరాను. పద్మతో నా పెళ్లికూడా అయింది. ఓ పాప కుడా పుట్టింది. అప్పుడప్పుడూ పెళ్ళిళ్లకు అమ్మమ్మ తాతలు రావడమే కాని నేనుఊరికి వెళ్లే అవకాసం దొరకలేదు. ఇదిగో ఇప్పుడే అవకాశం దొరికింది. ఊరికి బయలు దేరాను.

కాలేజీలో పరీక్షలైపోయాయి. సెలవులిచ్చారు. పద్మ పాపను తీసుకొని వాళ్ళ అమ్మవా[illegible]కి వెళ్లిపోయింది. నేను స్పాట్ వాల్యుయే[illegible] కోసం వరంగల్ వెళ్లాను. వాల్యుయేషన్ తర్వాత వెంటనే డబ్బు ఇచ్చేశారు. ఇప్పుడు ఇంటికి పోతే పద్మ ఉండదు. వరంగల్‌కు దగ్గరే మా అమ్మమ్మ ఊరు. ఊరు చూడాలనిపించింది. బస్సు ఎక్కాను.

ఇంతకు ముందు ఆ ఊరికి రైల్లో వెళ్లి ఘనపురం స్టేషన్లో దిగి అక్కడి నుంచి కాలినడకనో బండిమీదనో వెళ్లేవాళ్ళం. ఇప్పుడా బాధలేదు. వరంగల్ నుంచి నేరుగా ఊరికి రోడ్డు పడింది. బస్సులు నడుస్తున్నాయి. అంటే ఊరు బాగానే అభివృద్ధి సాధించిదన్నమాట అనుకున్నాను. బస్సు సౌకర్యంగా ఉండడంతో బస్సులోనే బయలుదేరాను.

బస్సు ఊరి బయటే దించింది. బస్సు ముందుకు పై ఊరికి వెళ్లిపోయింది. నాతోపాటు ఇంకెవరైనా దిగారా అని చూశాను. ఎవరూ దిగలేదు. బస్సు ముందుకు వెళ్లిపోయింది. నేను ఊళ్లోకి నడిచాను. చుట్టూ చూశాను. నాకు జ్ఞాపకమున్న పరిసరాలే. ఎరిగున్న దారే. ఇంకా చీకటి పడలేదు. ఎండవేడి తగ్గింది. నేను నడు[illegible]టుఇటు పరిశీలనగా చూశాను. అదే మట్టి దారి. అంటె రోడ్డు ఊరి బయటి వరకే ఉంది. ఊళ్లోకి ఇంకా రోడ్డు రాలేదన్నమాట.

ఊళ్లోకి ప్రవేశించాక దారిలో ఒకరిద్దరు పెద్దవాళ్లు కనిపించారు. నేనువాళ్ళనుగాను వాళ్లు నన్నుగాని గుర్తుపట్టలేదు. నేను భుజానికి బ్యాగు తగిలించుకొని ఉండడంతో వాళ్లు నన్ను ఎవరింటికో చుట్టపుచూపుగా వచ్చే వాడని అనుకొని ఉంటారు. నా బ్యాంకు నా కాళ్లకున్న బూట్లవైపు చూసి ఏమీ పలకరించకుండానే ముందుకు వెళ్లిపోయారు. నా కాళ్లకున్న రీబోక్ బూట్లు మొన్నే బోలెడు డబ్బుపోసి కొన్నాను. వాటి మీద మట్టి పడకుండా జాగ్రత్తగా నడుస్తున్నాను. నాకెదురుగా వచ్చి ముందుకు సాగిపోయినవాళ్ల తీరు నాకేం నచ్చలేదు. కనీసం నేనెవర్ని ఎవరింటికి వెళ్తున్నానయినా కనుక్కోకుండానే ముందుకెళ్లిపోయారు. వాళ్ల పట్టలేనితానికి నాకాశ్చర్యం

ఇంతకుముందు ఊళ్లో అందరూ నన్ను గుర్తించే వాళ్లు. చాలా రోజులకు వెళ్తే ఏందిరా ఎంత పొడుగయినవు. ఏం సదువుతున్నవు, మీ అమ్మకూడా వచ్చిందా, ఒక్కనివే వచ్చినవా అని పల్కరించేవాళ్లు. అత్మీయత చూపేవాళ్లు. ఎవరైనా నన్ను గుర్తించకపోతే గీ పిల్లగాడు ఎవరురా అని పక్కనున్నవాళ్లను అడిగేవాళ్లు.

కూడా కలిగింది.

ఇంతకుముందు ఊళ్లో అందరూ నన్ను గుర్తించే వాళ్లు. చాలా రోజులకు వెళ్తే ఏందిరా ఎంత పొడుగయినావు. ఏం సదువుతున్నావు, మీ అమ్మకూడా వచ్చిందా, ఒక్కనివే వచ్చినావా అని పల్కరించేవాళ్లు. అత్మీయత చూపేవాళ్లు. ఎవరైనా నన్ను గుర్తించకపోతే గీ పిల్లవాడు ఎవరురా అని పక్కనున్నవాళ్లను అడిగేవాళ్లు. వాడు మన వీరయ్య మనుమడు. గుర్తుపట్టలేదా పట్నంలో ఉంటడు అని చెప్తే హో! మన వడ్ల వీరయ్య మనుమడా ఏదీ సత్తెమ్మ కొడుకు గదూ అని గుర్తుపట్టేవాళ్లు. ఒక్కొక్కసారి ఎవరు పిల్లా నువ్వు అని సూటిగానే అడిగి తెలుసుకునేవాళ్లు. సవాలక్ష ప్రశ్నలు వేసి విసిగించేవాళ్లు. అదేదీ లేదు ఇప్పుడు. ముందుకు సాగాను.

తోవలో నాకు తిరుపతయ్య దుకాణం ఎక్కడుండేదో అక్కడే ఏ మార్పూ లేకుండా కన్పించింది. మునుపు ప్రతి దీపావళికి సున్నమూ రంగులు వేసేవాళ్లు. బాగుండేది. ఇప్పుడు సున్నం తాను రంగులు మాసిపోయి మురికిగా కన్పించింది. తాతో అమ్మమ్మో అమ్మో పావలా అర్ధరూపాయి ఇస్తే చాలు ఈ దుకాణానికి పరిగెత్తుకొని వచ్చి బిస్కట్లో అవి లేకపోతే బెల్లం పుట్నాలు కొనుక్కునేవాణ్ణి.

తిరుపతయ్య దుకాణంలో తరాజు ముందు ఎప్పటిలా కూర్చొని కన్పిస్తాడేమోనని ఆగి దుకాణంలో తొంగి చూశాను. తిరుపతయ్య అక్కడలేడు. అతని జాగాలో ఒక యువకుడు ప్యాంటు షర్టులో కన్పించాడు. నేనతన్ని గుర్తించలేకపోయాను. అతడు నా వైపు ఒక్క చూపు విసిరి ఏం కావాలి. అని అడిగాడు. అతను నన్ను గుర్తించిన జాడ కల్పించలేదు. ఒకరిద్దరు దుకాణం ముందు కన్పించారు. ఒకరి చేతిలో బ్రూక్ బాండ్ చాపత్తి డబ్బా ఉంది. మరొకరి చేతిలో లక్స్ సబ్బు కనిపించింది. లక్స్ సబ్బేగదా సిని మాతారల అందాన్ని పెంచేది. అది ఇక్కడకూ చేరుకున్నదన్నమాట. మేము సెలవులకు వస్తే మా అమ్మమ్మ ఇంట్లో చాయ్ దొరికేది కాదు. వాళ్ళకు దాన్ని తాగే అలవాటూ లేదు. మా అమ్మమ్మ పొద్దున్నే బర్రెపాలు పిండి పచ్చిపాలే తలా ఇన్ని నోట్లో పోసేది. మిగిలినయి పిడకల దాలిలో కుండలో కాగబెట్టి తోడు పెట్టేది. పాలు కాగబెట్టినకుండ అడుగున ఆలిచిప్పతో గీకితే పిల్లలం మేమంతా నాకు పెట్టు నాకు పెట్టు అని ఎగబడేవాళ్ళం. రాత్రి అన్నంలో తప్పకుండా మా కందిరికీ అమ్మమ్మ మీగడ పెరుగు పోసేది. మామిడికాయ తొక్కుతో గడ్డమీగడ పెరుగన్న. ఎంతో కమ్మగా ఉండేది. ఇప్పుడు పట్నంలో పాలవాడు పోసే నీళ్ల పాలతో పెరుగులో ఆ రుచే లేదు. అసలు ఆ పాలల్లో పాల రుచే ఉండదు. పొడరు కల్పిన నీళ్లు పాలెందుకవుతాయి అంటుంది పద్మ.

ఈ ఊరికి వస్తే స్నానానికి మాకు సబ్బు ఉండేది కాదు. సున్నిపిండితోనే మా అమ్మమామ నీళ్ళుపోసేది. ఇప్పుడు ఊళ్ళో సబ్బులు కూడా దొరుకుతున్నాయి.

తిరుపతయ్య దుకాణం నుంచి ముందుకు సాగాను. మునిపటిలా ఇళ్ళ కప్పుల మీదికి ఇంటి ముందున్న పందిళ్ళమీదికి పాకిన పచ్చని ఆనప బీరతీగలేవీ నాకు కనిపించలేదు. ఇళ్ళన్నీ కళావిహీనంగా కనిపించాయి. ప్రతి పండుగకు మా అమ్మమ్మ అత్తా కలిసి గోడలకు ఎర్రమట్టి పూత పూసి సున్నంతో పట్టీలు పెట్టి అలంకరించేవాళ్ళు. ఇప్పుడవేవీ నాకు కనిపించలేదు. ఇళ్ళ గోడలన్నీ బోసిగా కన్పించాయి. ఇళ్ళ చుట్టున్న గోడలు కొన్ని కూలిపోయి మొండిగా నిలబడి ఉన్నాయి. ఇళ్ళ ముందు కాస్తం ఊడ్చి సాన్పి (పేడనీళ్ళు) చల్లి చిన్న చిన్నముగ్గులేవో వేశారు. పూర్వం మా అమ్మమ్మ ఇంటి ముందున్న వాకిలి కాస్తంత కాదు వీధివీధంతా శుభ్రంగా ఊడ్చి సాన్పి చల్లి ముగ్గులు పెట్టేది. శుక్రవారం రోజు పండుగల రోజులు ఆమెకు ఆ పనితోనే సరిపోయేది. మా అమ్మమ్మ కొత్త కొత్త కథలెన్ని చెప్పేదో ముగ్గులు కూడా తీరుతీరుగా ఒకరోజు పెట్టి ముగ్గు మరో రోజు పెట్టకుండా ఎన్నో కొత్తకొత్తవి పెట్టేది. ఆమె ముగ్గుపెట్టే విధమే వేరేగా ఉండేది. వేళ్ళను మడిచి పిడికిట్లో ముగ్గును పట్టుకొని వేళ్ళ మధ్యనుంచి కాస్త కాస్త ముగ్గుపొడిని వదులుతూ క్షణంలో పెద్ద పెద్ద ముగ్గులు పెట్టేది. ఇప్పుడేమో మునివేళ్ళతో ముగ్గుపొడిని తీసుకొని పద్మ ముగ్గులు పెడ్తుంది. ముగ్గులు పెట్టే పద్ధతీ మారింది!

మా తాత ఇల్లు వచ్చేసింది. ఇంటి బయట నాకెవరూ కన్పించలేదు. మా తాత ఇంటి పక్కనే ఇంకా నాలుగు వడ్లవాళ్ళ ఇళ్ళు ఉన్నాయి. అందరూ చీకటి పడేదాకా వడ్లపని చేసుకుంటూ ఉండేవాళ్ళు. ఆ హడావుడి ఏదీ నాకు కన్పించలేదు. "తాతా! అమ్మమ్మా!" అని పిలుస్తూ నేను ఇంట్లోకి వెళ్ళాను.

"ఎవరూ?" అని ప్రశ్నిస్తూ తాత ఎదురుపడ్డాడు.

నేను సదాశివున్ని నీ మనవన్ని"

ఓ! సదాశివుడా! ఎన్నాళ్ళకు వచ్చినవురా! నీ భార్యా బిడ్డా బాగున్నరా! సత్తెమ్మ ఎట్లున్నది?"



"కోర్టులో హాజరు పరిచిన ఆ నర హంతకుడు నకిలీ కాదంటావా!" పడక గదిలో ప్రశ్నించింది భార్యామణి కానిస్టేబుల్ కాళీని.

"కానేకాదు... అతను మా ఎస్. ఐ. ఏకైక పుత్రరత్నం." తీవిగా సమాధాన మిచ్చాడు —కానిస్టేబుల్ కాళీ. బంధు ప్రీతి ఉట్టిపడేలా.

కోట్లాది ముక్తకంఠం

అడిగాడు తాత.

"అందరూ బాగున్నారు. అమ్మమ్మ ఏదీ!" అని అడిగాను.

"లోపలున్నది —ఏమే గిటురా! నీ మనుమడు సత్తెమ్మ కొడుకు వచ్చిండు!" అమ్మమ్మను పిలిచాడు తాత. "ఎవరూ? సదాశివుడా? అమ్మ బాగున్నాది రా? అన్నట్లు నీ పెండ్లం పద్దుమ గదూ పేరు మంచిగుందా?" అమ్మమ్మ నాకు దగ్గరగా కూర్చొని నా చేతిని తన చేతిలోకి తీసుకుంది.

"అందరూ బాగున్నారు—"

"అన్నట్లు నీకు బిడ్డ గదా. గది మంచిగుందా? నడుస్తుందా?" అడిగింది అమ్మమ్మనాచేతిని నిమురుతూ

"ఆఁ బాగుంది. ఇప్పుడే అడుగులేస్తున్నది" అన్నాను. "గిప్పుడెనా నీ రాక ఎక్కడ్నుంచి వస్తున్నవు? మేమెట్లు గ్యాపకం వచ్చినంరా!" అడిగాడు తాత.

"నేను పని మీద వరంగల్లు వచ్చిన అక్కడ పని అయిపోయింతర్వాత మిమ్మల్ని చూసిపోదామని ఊరు ఎట్లా ఉందో చూద్దామని వచ్చాను"

"ఊరు సూడాలని వచ్చినావురా! ఈ కాలంల ఎవలకు ఊరిమీది మనసు మల్లుతున్నది!" తాత గొణిగినట్లుగా తనలో తనే అనుకున్నట్లుగా అన్నాడు.

"చీకటిపడ్డది. ఇల్లంతా గుడ్డిగున్నది " అని అమ్మమ్మ లేచి గోడకున్న స్విచ్ ఒత్తింది.లైటు వెలిగింది. అమ్మమ్మ ఫ్యాను కూడా వేసింది.

నేను లైటు వైపు ఫ్యాను వైపు చూసాను.

"ఊరికి కరెంటు వచ్చిందన్నమాట!" అన్నాను.

"కరెంటు వచ్చి చానా రోజులైంది రా. సడకు పడ్డది. వరంగల్లు నుంచి బస్సులూ వస్తున్నయి. నువ్వు బస్సులనే వచ్చినవ్?" అడిగింది అమ్మమ్మ.

"అవును" అన్నాను.

ఒక్కసారే ఇల్లంతా చీకటయింది. వీస్తున్న గాలి ఆగిపోయింది.

"ఏమే కరెంటు పోయింది దీపం ముట్టిచ్చి తీస్కరా! అరిచాడు తాత.

"గీకరెంటు ఎప్పుడు పోతదో తెల్వదు. అందుకే గ్యాసునూనె దీపం తయారుగ పెట్టుకోవాలె. కరెంటున్న సుఖం లేదు.ఈయేడు కరెంటుతో మా బాధగ వుందిగా! కరెంటు లేక మోటర్లు నడవక పొలాలన్నీ పొట్టకొచ్చినయి — నిలువునా ఎండపోయినయి. ఈయేడు తిండి మందంకూడా ఎవసాయం చేసేటోళ్ళకు గింజలు ఇంటికి రాలేదు. ఇగ కారటు మీది బియ్యం తినవల్సి వస్తదేమో!" విచారంగా చెప్పాడుతాత.

అమ్మమ్మ వంటింట్లోంచి గ్యాసునూనె బుడ్డిదీపం వెలిగించి తెచ్చింది పూర్వం చీకటిపడగానే అమ్మమ్మ నూనె పోసి వత్తివేసి మట్టి ప్రమిదను వెలిగించేది. శ్రద్ధగా దండం పెట్టేది. మా అందరి చేత కూడా దండం పెట్టించేది బుడ్డిదీపం చూస్తే అది జ్ఞాపకం వచ్చింది నాకు.

"గింతకు ముందు పొద్దున్న పొద్దుగూకంగ రెండు బస్సులొచ్చేయి ఊరికి. గిప్పుడు ఒక్క బస్సే వస్తున్నది" అన్నాడు తాత.

'ఎందుకని?" అడిగాను నేను

"వరంగల్లుకు పోయేటందుకు ఎవరున్నర్రా మిగిలి! అందరూ పట్నమో వరంగల్లో పోయి వుంటున్నరు! అందరూ వలసపోయింఁడ్రు ఇగ మా అసోంటి ముసలోళ్ళం గిక్కడ మిగిలినం అనుకో!"

మధ్యలో అమ్మమ్మ అడిగింది

'పట్నంల మీ మామ కలుస్తడా ఎప్పుడైన"

"ఆఁ కలుస్తడు.ఫర్నిచరు షాపు బాగా నడుస్తున్నది. మామకేంది లక్షలు సంపాదిస్తున్నాడు" అన్నాను నేను చిరునవ్వుతో.

ఏందో! వున్నొక్క కొడుకు గిక్కడేన్న వుండి వడ్ల పనీ వ్యవసాయంపనీ చూస్కోక పట్నం పోతపట్నం పోత అని పోయిండు. మంచిదే! మంచిగనే సంపాయిస్తున్నడు. ఆని పిల్లలపెండ్లిండ్లు బాగా జరిగినయి. మరి మమ్ముల్ని పట్నం వచ్చి ఉ[illegible]మంటడు. గాని గక్కడ మాకు మంచిగనిపించలేదురా! గిక్కడ పొద్దుబోయినట్లు గక్కడ పొద్దుపోదు ఏం జేస్తం చెప్పు! గిక్కడ ఒంటరిగాళ్ళమైనం" అని అమ్మమ్మ కన్నీళ్ళు పెట్టుకుంది.

"గిప్పుడు అందరు గట్లనే వుంటున్నరు! గానీ నీ సోదంత ఆపు. సదాశివుడు ఎప్పుడన్నం తిన్నడో ఏందో జల్ది వంటగానీ!" అని తాత అమ్మమ్మను తొందరపెట్టాడు., "అవును గదా! నామతిమండ" అంటూ అమ్మమ్మ గబగబ వంటింట్లోకి పోయింది. కాస్సేపటికి ఇల్లంత పొగ చుట్టుకుంది. 'ఆ పొగ వచ్చే కట్టెతీసెయ్యవే! ఆడురాకరాకవస్తే పొగేంది పెట్టినవు! "గట్టిగా అరిచాడు తాత. "ఇంకా కట్టెల పొయ్యిలేనా? అడిగాను నేను. "గ్యాసునూనె స్టవు వున్నదిరా! కాని గ్యాసునూనె దొరక్క గది మూలకు పెట్టి కట్టెల పొయ్యి వాడ్తున్నం. కట్టెలు దొరక్క గదీ కష్టంగనే వున్నదనుకో! పొయిలకు కట్టెపేడు దొర్కతలేదు! ఎవసాయాలు సరిగ్గనడుస్తలేవు! ఇగ వడ్లపనీ బంద్‌పడ్డదనుకో" అన్నాడు తాత.నిరాశ ధ్వనించింది అతని గొంతులో.

"అదే నేను ఇంటిముందు చూసాను. ఎవరూ మునుపటిలా వడ్లపని చేయడంలేదు. ఇంటి ముందు మునుపు ఎంత హడావిడిగా ఉండేది గదా తాతా! —ఏమైంది?" అడిగాను. "ఎక్కడ వడ్లపనిరా!— గిక్కడ వడ్లపని లేకనే ఒక్కొక్కరు పట్నానికి ఎగబడున్నరు. గక్కడ కాంప్లెక్సులు లెస్సకడున్నరట గదా!— గా వాటిల్లో పనులు బాగ దొర్కుతున్నయట! మన పక్కింటి గౌరయ్య కొడుకు పరమేశ్వర్ గాపని గుత్తకు పట్టిండట. బాగ సంపాదన ఉన్నదని గౌరయ్య సెప్పిండు. పోనీ! —గట్లనన్న బతుకుతున్నారు! —" తాత నిట్టూర్చాడు.

"అయితే ఊర్లో వడ్లవాళ్ళెవరూ లేరా?—" అడిగాను. "గిక్కడ మునుపు నాగలో బండో బండి చక్రాలో దూలాలో తలుపులో— గట్లాంటి

"ఏమిటి శ్రీదేవి దిగులుగా కూర్చున్నావు?"

"ఏమి చేయమంటారు పార్వతమ్మ గారు —పదహారేళ్ళ అమ్మాయని పనిలో ఉంచితే వారు చెడిపోతారేమోనని అరవై ఏళ్ళ ఆమెను చేర్చుకున్నాను."

"మరి ఇప్పుడేమైంది."

"మా మామగారు చెడిపోయారు."

"ఆఁ... ఆఁ... ఆఁ..."

ఎం. ఎల్. మూర్తి



# కథ

పనులు చేతినిండా దొర్కేయి. నాలుగిండ్ల వట్లోళ్ళకు పనులుండాయి—" "ఇప్పుడేమైంది తాతా! —" అడిగాను మధ్యలోనే ఆగిపోయి ఆలోచనలో పడిన తాత వైపు చూస్తూ.

"ఏమైంది —అంటె ఏం చెప్పాలెరా!— జెర్ర పెద్దగున్న ఎవసాయాలు బందుపడ్డాయి. చిన్న పాటి భూములున్నోళ్ళు ఎవసాయం ఎవరికి వాళ్ళే చెస్కుంటున్నరు. ఇగ గా ఎవసాయాలతో మాకేంపని దొర్కుతది సెప్పు!—"

"పెద్ద వ్యవసాయాలు ఎందుకు బంద్ అయ్యాయి తాతా!"

"ఎందుకేంది!— పాలేర్లు దొర్కుతలేరు. దొర్కినా వాళ్ళడిగే జీతాలు ఇచ్చుకునే పంట పండుతలేదు. పండిన పంటకు ధర లేదు — ఎర్రోల్ల దేశంలో వందలెకరాల భూమిని ఒక్కడే మిషిన్‌తో దున్నతడట! పంట పండిస్తడట! గవన్నీ మనదగ్గర ఎక్కడున్నయి! సాగు అయిన వందెకరాలకూ —పదెకరాలకూ నీళ్ళు లేక కరెంటు లేక బాధలనుభవిస్తున్నరు రైతులు! — సూడుగా రాగవయ్య— ఆయన —ఆయన పెండ్లం —ముసలోళ్ళే గిక్కడుంటున్నరు. ఒక కొడుకు అమెరిక పోయిండు. మల్ల రాలేదు. ఇంకో కొడుకు పట్నం పోయిండు. గక్కడ మోటర్లు బాగాచేసే దుకాణం పెట్టుకున్నడట. పదిమంది ఆయన కింద పనిచేస్తరట. గక్కడ పెద్ద బంగ్ల కట్టుకున్నడు! —ఇగ గిటు ఊరి మొకాన సూస్తలేడు! వస్తలేడు!—"

"మరి రాగవయ్య పట్నం పోలేదా?—" సందేహం వెలిబుచ్చాను నేను.

"ఇగో మా లెక్కనే. యాబైఏండ్ల కిందనే రాగవయ్య గప్పుడు చిన్నోడే —ఆళ్ళగడి కూల గొట్టింన్రు. గానాటినుంచి ఆళ్ళ చెల్కలు పొలాలు కౌలుదార్లకయినయి. గిప్పుడు గా మిగిలిన ఎవసాయంనడిసేటట్లు లేదు. అందుకే ఇద్దరు కొడుకులు ఊరువిడిసి పెట్టిన్రు— కొడుకులు అంతోఇంతో పంపుతున్రు. ఇగ రాగవయ్య ముసలతనంల ఊరు విడిచిపెట్టలేక గిక్కడ్నే వుంటుండి. ఊర్లో సాలినంత ఎవసాయం లేకపోయేసరికి కూలిపనుల్లేక జనం చానా మంది పొట్టచేతబట్టుకొని పోతున్నరు. రిచ్చతొక్కుతున్నరు. ఇండ్లు కడ్తున్నరు. రోడ్లు వేస్తున్నరు. —పట్నంల చేసుకుంటె ఎన్నో పనులున్నయంటున్నరు —పోతున్నరు! ఇగ పల్లెలు గిట్ల పాడుబడ్తున్నయనుకో! పండుగొచ్చినా పబ్బమొచ్చినా మునుపటి సంబరం ఎక్కడున్నది?—"

"తాతా! మునుపు బతుకమ్మపండుగ దసర పండుగ ఊళ్ళోఎంతబాగా జరిగేయి—" గిప్పుడు ఏ పండుగయినా కళే లేదనుకో?— పండుగలు ఎప్పుడొస్తున్నయి ఎప్పుడు పోతున్నయి తెలువకుంటయింది! ఎవరైన వయసోళ్ళున్నరంటె— ఆళ్ళకు సిన్మముచ్చట్లు తప్ప వేరే ముచ్చట్లు పట్టిలేవు. మునుపటి తీరుగ ఓ ఆటలేదు పాట లేదు!—"

తాతయ్య పడే వేదన చూసినాకు బాధకలిగింది. ఇంతలో అమ్మమ్మ వచ్చింది.

"తిందురుగాని రండ్రి?—" అని పిల్చింది. కరెంటు అప్పటికీ రాలేదు. బుడ్డిదీపం వెలుగులోనే ముగ్గురమూ తిన్నాం. భోజనాలయ్యాక తాతతో అన్నాను—

"ఊరు ఇన్నేళ్ళల్లో ఎంతో అభివృద్ధి చెందిందనుకున్నాను తాతా! —కానీ పరిస్థితి ఏం మెరుగైనట్లులేదు!"

"గాంధీ మారాజు సొతంత్రం కోసం పోరాటం చేస్తుండని విన్నం. ఇగ మన దగ్గర సంగమోళ్ళు వచ్చిన్రు. వాళ్ళు వచ్చినంత జనంలో భయం పోయింది.తిర్గబడ్డరు. మంచిగనే జర్గింది. ఇగ సొతంత్రం వచ్చినంక అందరికీభూములు పంచిపెట్టరు —పతిఒక్కడూ ఎవసాయం చేస్కుంటడు —ఎవనికివాడేదొర అయితడు అనుకున్నం. కాని ఊర్లు గిట్ల పాడుపడ్తయి— అని అనుకోలేదు. భూమిలేని రైతే ఉండడనుకున్నం.కానీ ఈ విధంగా రైతులే కూలీలైపోతరనుకోలేదు. ఊరు బాగుబడ్తుందనుకున్నం గాని గిట్ల పాడైతదనుకోలేదు—" తాత, విచారంగా చరిత్రనంతా తవ్వాడు. తాత ఆవేదన కొనసాగుతున్నది.

"మరి ఎక్కడ ఏం లోపం జరిగింది! ఏ పొరపాటు వల్ల బండిగాడి తప్పింది! దీనికి కారణమేమిటి? కారకులెవరు?— ఏ రాజకీయాల దుష్ఫలితం ఇది!—" అని నామనస్సులో ఆలోచనా పరంపరలు లేచాయి.

మామాటలకు ఆలోచనలకు అడ్డుకట్టవేసింది అమ్మమ్మ.

"చాన రాత్రయింది. ముచ్చెట్లు సాలించి ఇగ పండుకోండ్రి. పొద్దున లేచి మల్లముచ్చెట్లు పెట్టుకోవచ్చు—" అంది అమ్మమ్మ.

"తాతా! నేనైతె బయట మంచం వేసుకొని నీలాకాశం కింద చుక్కలు లెక్కబెడ్తూ పడుకుంటాను." అన్నాను నేను.

"బయటనా?— గిప్పుడు ఎవరూ బయటపండుకుంట లేరురా! భయం! ఎప్పుడేమైతదో తెల్వదు." అన్నాడు తాత.

దాంతో నాకు చాల నీరసం వచ్చేసింది. ఎంతో ఆశతో వున్ననాకు నిరాశయింది. తెగించి పడుకుందామనుకున్నాను.కాని అమ్మమ్మ కూడా దానికంగీకరించలేదు.

"సదాశివా! బయట వద్దురా. బుగులుతో ఎవరూ బయట పంటలేరిప్పుడు. బయట దోమలు కూడా కరుస్తయి! వద్దు! —గిక్కడ నీకు మంచం వేసిన గిక్కడ్నే పండుకో" అని ఓ మూల చూపించింది అమ్మమ్మ. కరెంటు ఇంకా రాలేదు. ఫ్యానులేదు. తలుపులు కూడా పెట్టడంతో గాలి ఆడడంలేదు. ఉక్కపోతతోనే పడుకున్నాను. వేడికి చెమటలు కారుతున్నాయి. నిద్రపట్టక అటుయిటు దొర్లుతుంటె నులకమంచం గుచ్చుకుంటున్నది. మునుపు అమ్మమ్మ పట్టెమంచంవేసేది. ఉతికేవాళ్ళు లేక అల్లేవాళ్ళు లేక పట్టెమంచం మూలపడేసిందేవిరా—

రాత్రంతా నిద్రలేదు నాకు. రెండు రోజులు ఊర్లో హాయిగా ఉందామని వచ్చిననేను మర్నాడే బయలుదేరాను. అమ్మమ్మతో మొక్కజొన్న గుగ్గిళ్ళు వండించుకొని తినాలనుకున్నాను నేను. ఆ మాటే మరచిపోయాను.రాత్రి అన్నంలో అమ్మమ్మ గడ్డమీగడ పెరుగుకూడా పోయలేదు. "పెరుగు ఏదీ?—" అంటే "గిప్పుడు బర్రె లేదురా! ఊర్లో ఎవరింట్ల పాలులేకుంట అయినయి. వున్నవాళ్ళు పాలవ్యాను వస్తే దానికమ్ముకుంటున్నరు. గింత పెరుగు తోడు పెట్టుకుందమంటె పాలచుక్కే దొర్కుతలేదు—" అంది అమ్మమ్మ.

నేను బయలుదేరుతుంటె "గిప్పుడేవచ్చి గిప్పుడే పోతున్నవు. రెండు రోజులుండురా!—" అని బలవంతం చేసారు తాత అమ్మమ్మ. కాని నాకు వుండబుద్ధి కాలేదు. ఊర్లో ఎవర్నీ కలవకుండానే ఎవరితోమాట్లాడకుండానే బయలుదేరాను. మాట్లాడడానికి ఎవరూ లేరేమో కూడా— అని అనిపించింది నాకు.

చాలా రోజుల తర్వాతఊర్లో గడ్డ పెరుగన్నం తిని అమ్మమ్మ ముచ్చట్లు వింటూ నీలాకాశం కింద పడుకొని చల్లగాలిలో చుక్కల లెక్కబెడ్తూ చిన్ననాటి స్వర్గం సుఖం అనుభవించాలనుకున్న నాకు పెద్ద ఆశాభంగమైంది. మర్నాడే బయలుదేరాను.

బస్సుస్టాపుకు వస్తున్నప్పుడు మరోసారి అటుయిటు చూసాను. ఊర్లో మునుపటి వేపచెట్లు లేవు. ఊరిబయట మునుపటి పచ్చదనం నాకెక్కడా కన్పించలేదు. అప్రయత్నంగా నిట్టూర్పు విడిచాను. "ఊరు బాగుపడే దెప్పుడో!—" అనుకున్నాను.

●

> "ఇలా అడుక్కోవడానికి నీకు సిగ్గుగా లేదూ ?" బిచ్చగాడితో అన్నాడు శేఖర్.
>
> "మీ రెప్పుడైనా అడుక్కున్నారా?" ప్రశ్నించాడు బిచ్చగాడు.
>
> "లేదే."
>
> "మరి ఏదో అనుభవమున్న వాడిలా చెబుతున్నారే !"
>
> విసుక్కున్నాడు బిచ్చగాడు.
>
> —చందూవంశీ
>
> ప్రొద్దుటూరు